సిపిఎం రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రతినిధి బృందం

రైల్వే లైన్‌కు రిక్తహస్తం

- కేంద్ర బడ్జెట్‌లో మొండిచేయి
- మధ్యలోనే నిలిచిన కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైన్

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్‌కు శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మొండిచేయిచూపారు. ఏ మేరకు నిధులు కేటాయిస్తారో అని ఈ ప్రాంత వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారికి నిరాశే ఎదురైంది.

కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్ అప్పటి లోక్ సభ స్పీకర్ బాలయోగి కృషితో 2000వ సంవత్సరంలో అంకురార్పణ జరిగింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వంలో రైల్వేశాఖ మంత్రి మమతా బెనర్జీ ఈ ప్రాజెక్టుకు అమలాపురం పట్టణంలో పునాదిరాయి వేశారు. 2004లో అమలాపురం రూరల్ భట్నవిల్లి వద్ద అప్పటి రైల్వే సహాయ మంత్రి ఆర్.వేలు రైల్వే స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. తొలుత ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.300కోట్లు మాత్రమే.ప్రారంభంలో 2001-02 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర రైల్వే బడ్జెట్ లో ఈ ప్రాజెక్టుకు రూ.20 కోట్లు మంజూరు చేశారు. 2002లో దురదష్టవశాత్తు హెలికాప్టర్ ప్రమాదంలో లోక్ సభ స్పీకర్ బాలయోగి మరణించడంతో ఈ ప్రాజెక్టుకు తర్వాత సంవత్సరాలలో నిధులు మంజూరు తగ్గిపోతూ ప్రతి సంవత్సరం రైల్వే బడ్జెట్ లో నిధులు మంజూరు మొక్కుబడిగా జరిగేది. 2002-03వ ఆర్థిక సంవత్సరం నుంచి 2015-16వ ఆర్థిక సంవత్సరం వరకూ అన్ని రైల్వే బడ్జెట్లలో కలిసి ఆయా సంవత్సరాలలో మొత్తం రూ.70 కోట్లు మాత్రమే మంజూరయ్యాయి. బాలయోగి మరణం తరువాత ఈ ప్రాజెక్ట్ గురుంచి పట్టించుకొనే నాధుడే లేకుండా పోయారు. గత 20 ఏళ్లగా ప్రతి సంవత్సరం రైల్వే బడ్జెట్‌లో ఈ పెండింగ్ రైల్వే ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు భారీ స్థాయిలో ఉంటాయని కోనసీమ ప్రజలు ఎదురు చూసేవారు. కానీ వారి ఆశలు అడియాశలు అయ్యేవి. ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడం అనేది కోనసీమ ప్రజల చిరకాల వాంఛ. అంతే కాదు కోనసీమ అభివృద్ధి కూడా ఈ ప్రాజెక్ట్ తో ముడిపడి ఉంది. జిల్లాలో బట్నవిల్లి నుంచి దిండి వరకు సుమారు 700 ఎకరాలపైగా భూమిని రైల్వే లైను నిర్మాణ పనులకు సేకరించాల్సిన పని పెండింగ్లో ఉంది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భూసేకరణ చేపడితే రైల్వే లైన్ నిర్మాణ పనులకు బాలారిష్టాలు తొలిగినట్లే.

టూరిజం అభివృద్ధితో పాటు ఎగుమతుల ద్వారా అదనపు ఆదాయం

కోనసీమకు కూడా రైల్వే లైన్ ఉండటం వలన టూరిజం పరంగా కోనసీమ అభివద్ధి చెందుతుంది. ప్రతీ రోజు కోనసీమ నుంచి ప్రయివేటు, ఆర్‌టిసి, హైటెక్ బస్సులలో దాదాపు 3,500 మంది ప్రయాణికులు హైదరాబాద్ ప్రయాణిస్తూ ఉంటారు. అంతే కాకుండా ఈ రైల్వే లైను వలన వరి, ఆక్వా ఉత్పత్తులు, కొబ్బరి కాయలు, కొబ్బరి బొండాలు ఎగుమతుల ద్వారా ఇక్కడ వ్యవసాయ దారులకు అదనపు ఆదాయమార్గాలు పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ లోని ఓడ రేవులను ఈ రైల్వే మార్గం ద్వారా అనుసంధానం చేయవచ్చు. చమురు సంస్థలు సరుకు రవాణా ద్వారా రైల్వే వారికి కూడా మంచి ఆదాయం వస్తుంది.

నిలిచిపోయిన కోటిపల్లి-ముక్తేశ్వరం రైల్వే వంతెన పిల్లర్ల నిర్మాణం

గత బడ్జెట్లో కేటాయింపులు ఇలా

కేంద్ర బడ్జెట్‌లో 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.200కోట్లు, 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.430 కోట్లు, 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్లు, 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్లు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.551 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.358 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.300 కోట్లు వరుసగా ఈ పెండింగ్ రైల్వే ప్రాజెక్టుకు నిధులు కేటాయించారు.

బ్రిటిష్ కాలంలోనే రైల్వే లైను

నిజానికి కాకినాడ నుంచి కోటిపల్లి వరకు రైలు మార్గం బ్రిటిష్ వాళ్ల హయాంలోనే 1929 సంవత్సరం నుంచి ఉంది. అయితే రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అంటే 1940 సంవత్సరంలో కోటిపల్లి నుంచి ఐరన్‌ను తరలించేయడం వలన ఈ మార్గం మూసివేయబడినది. మరలా 2005 వ సంవత్సరంలో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు రైల్వే మార్గం పునరుద్ధించబడినది. ప్రస్తుతం ఈ మార్గంలో ఒక రైలు బస్ మాత్రమే తిరుగుతుంది. ప్రస్తుతం ఆదాయం లేకపోవడంతో ఆ రైలు బస్సుని కూడా రైల్వే శాఖ వారు నిలుపుదల చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ వాట చెల్లిస్తేనే పనులు కొనసాగింపు

కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ సంబంధించి ప్రారంభంలో అంచనా వ్యయం రూ.300 కోట్లు కాగ అది ఇప్పుడు రూ.2200 కోట్లకు చేరుకుంది. 2008వ సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరెడ్డి రైల్వే శాఖ మధ్య పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ కు సంబంధించి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 25 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించేలా ఒప్పందం జరిగింది .2008 నుండి 2014 వరకు రైల్వే ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఏ విధమైన కేటాయింపులు చేయలేదు. 2014 -15 ఆర్థిక సంవత్సరం నుంచి 2017-18 సంవత్సరము వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.126 కోట్లు కేటాయించింది. ఇంకా రూ.525 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉంది. గత జగన్ ప్రభుత్వం గత రైల్వే ప్రాజెక్టుకు ఒక రూపాయి కూడా కేటాయించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా ప్రాజెక్ట్ పనులు నిలిపివేసింది. చిరకాల వాంఛ అయిన కోనసీమ రైల్వే లైను ప్రాజెక్టు పూర్తవాలని రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయాలని కోనసీమ వాసులు కోరుకుంటున్నారు.

కేంద్ర బడ్జెట్‌పై ప్రజలు నిరసన తెలపాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర బడ్జెట్‌లో ఎపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను కేంద్రం పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదన్నారు. విశాఖ రైల్వే జోన్, ఎన్‌ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఇఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదని అన్నారు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారన్నారని, తప్ప కొత్తగా కేటాయింపు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపీలు కేంద్రాన్ని నిలదీయాలన్నారు. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్ లో రూ.3,295 కోట్లు కేటాయించిందన్నారు. అంటే గతేడాది కంటే బడ్జెట్‌లో రూ.5,327 కోట్లను తగ్గించింది. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదన్నారు.. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమేనన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించిందన్నారు. అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించ లేద న్నారు. రూ. 55 వేల కోట్లు తాజా అంచ నాలకు రూ.33 వేల కోట్లు తగ్గిందన్నారు. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గమన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - కాట్రేనికోన

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. మండల పరిధిలోని పల్లంకూరు గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఆయన శనివారం ఒఎన్‌జిసి అధికారులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే రూ.50 లక్షలు సిఎస్ఆర్ నిధులను సమకూర్చి వారి నిర్మాణం పూర్తి చేస్తామని ఎంఎల్ఎ దాట్ల తెలిపారు. ఆయన వెంట నాగిడి నాగేశ్వరరావు, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, మంతెన బాబు, వాసంశెట్టి రాజేశ్వరరావు, కాకర్లపూడి రాజేష్ తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబాన్ని జెసి టి.నిషాంతి, అధికారులు శనివారం పరామర్శించారు. వివరాలు ఇవి.. చెందిన నడవపల్లి భద్రం అనే మహిళ తన అక్క ఇంటి వద్ద అంగర నుంచి శనివారం పింఛను తీసుకోనే నిమిత్తం యండగండి గ్రామం వెళ్లేందుకు బయలు దేరింది. అయితే ప్రధాన రహదారిలో బస్సు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తూ బస్సు వెనుక చక్రంలో మహిళ పడి మృతి చెందింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జెసి టి.నిషాంతి, రెవెన్యూ డివిజినల్ ఆధికారి అఖిల, రామచంద్రపురం, తహశీల్దార్ ఎం.సావిత్రి, తదితరులు బాధిత కుటంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరుపున అని విధములుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులతో చదివిస్తున్న డిఇఒ

పాఠశాలలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీమ్ బాషా శనివారం సందర్శించారు. జెపి.కొమరగిరి, పెదమడి ప్రాథమిక పాఠశాలలను, టి.కొత్తపల్లి, ఐ. పోలవరం, కేశనకుర్రు, కేశనకుర్రుపాలెం హైస్కూళ్లలను ఆకస్మికం గా సందర్శిచారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికి చదవడం, రాయడం, మ్యాప్ గుర్తించడం రావాలని ఉపాధ్యా యులకు సూచించారు. టెన్త్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల పట్ల భయపడ కుండా రాయాలన్నారు. విద్యార్థులకు తెలియని విషయాలు, ఉపాధ్యా యులను అడిగి తెలుసుకోవాలని ధైర్యంగా నింపారు. పరీక్షల సమయం దగ్గర పడుతుం దని, టెన్త్ విద్యార్థులు అదనపు తరగతులు నిర్వహిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు.

క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చల్లపల్లిలో లారీ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడు కుంచే అనిల్ కుమార్‌కు లారీ యజమాని మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థికంగా సహకరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన చల్లపల్లిలో అమలాపురం- ఎస్.యానాం ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డుపై శనివారం చల్లపల్లి గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. చల్లపల్లి పంచాయతీ పరిధిలో వాసాలతిప్ప సెంటర్ సమీపంలో శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్‌పై వెళ్తున్న కుంచే అనిల్‌కుమార్‌ను లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని అమలాపురంలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసుల కేసు నమోదు చేశారు. అనిల్‌కుమార్ వైద్యానికి రూ.లక్షలు ఖర్చవుతుండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై టెంట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 6 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఆందోళనలో చల్లపల్లి గ్రామ పెద్దలు, దళిత నాయకులు పాల్గొని బాధితునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లారీ యజమాని సంఘటనా స్థలానికి రావాలని తీవ్రంగా గాయపడిన అనిల్ కుమార్‌కు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు సహకరించాల న్నారు. దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం లారీ ఢీకొని దళిత యువకుడు తీవ్రంగా గాయపడితే 24 గంటలు గడుస్తున్నా ఇప్పటివరకు లారీ యజమాని సంఘటన స్థలానికి రాలేదని స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనా స్థలానికి తహశీల్దార్ విఎస్.దివాకర్, రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్ స్థానిక ఎస్ఐ సిహెచ్.రాజేష్ చేరుకుని ఆందోళనకారులతో చర్చించి లారీ యజమానిని సంఘటన స్థలానికి రప్పించారు. చర్చల అనంతరం లారీ యజమాని గాయపడిన బాధితునికి వైద్య నిమిత్తం రూ.3 లక్షలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో అక్కడ ఉన్న అధికారులు, గ్రామ పెద్దలు బాధితుడు వైద్యం నిమిత్తం అందరూ కలసి మానవతా దృక్పథంతో రూ.2 లక్షల అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. ఆందోళనలో అమలాపురం నియోజకవర్గ బిఎస్‌పి ఇన్ ఛార్జ్ పొలమూరి మోహన్‌బాబు, దళిత నాయకులు గెడ్డం సురేష్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ముత్తాబత్తుల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కుసుమే వెంకన్న,కాట్రు ఆనందరావు, పినిపే జయరాజు, పోలిశెట్టి శివాజీ, దంగేటి దొరబాబు, భోగిశెట్టి నరసింగ్, కొల్లు పెద్దిరాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న చల్లపల్లి గ్రామస్తులు

డిఐజి శివ ప్రసాద్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సంతాపం వ్యక్తం చేస్తున్న సబ్ రిజిస్ట్రార్

రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో డిఐజిగా పని చేస్తున్న బి.శివప్రసాద్ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. శివప్రసాద్ మృతికి ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ ఎం సుధాకర్ సంతాపం వ్యక్తం చేశారు.నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కార్యాలయంలో శనివారం డిఐజి శివప్రసాద్ సంతాప సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిఐజి శివప్రసాద్ చిత్రపటానికి సబ్ రిజిస్ట్రార్ సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఐజి శివప్రసాద్ విధి నిర్వహణలో నిబద్ధతతో సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది చిలకా దొరబాబు, నూకరత్నం,మోర్త చిట్టిబాబు, లక్ష్మి, కొండబాబు, లేఖర్లు యల్లాప్రగడ జగన్నాధరావు, వెంకటేశ్వరరావు, గోపాలకృష్ణ, నార్ని బుజ్జి, సలాది చిట్టిబాబు, నాగబాబు, వంశీ, సహాయకులు చవటపల్లి ఆదినారాయణ, బి.రఘు, తాడి వాసు, అర్థాని సత్తిబాబు, సూరిబాబు, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికార లాంఛనాలతో ఎస్ఐ అంత్యక్రియలు

ప్రజాశక్తి - కె.గంగవరం

పశ్చిమ గోదావరి జిల్లాలో తణుకులో ఆత్మహత్యకు పాల్పడిన ఎస్ఐ ఆదుర్తి గంగాధర సత్యనారాయణమూర్తి (39) అంత్యక్రియలు ఆయన స్వగ్రామం కె.గంగవరంలో శనివారం జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్‌పి ప్రసాద్, రామ చంద్రపురం సిఐ శంకర్ నారాయణ, పశ్చిమగోదావరి జిల్లా సిఐలు కొండలరావు విజయ్, ఆయన బ్యాచ్ ఎస్ఐలు జానీ బాషా, లక్ష్మణ్, నరేష్ కాశి, చరణ్, శ్రీహరి కిరణ్ సహా 60 మంది హాజరయ్యారు. ముందుగా పోలీసులు గౌరవ వందనం చేసి గంగాధర మతదేహాన్ని ఊరేగింపుగా స్మశాన వాటిక తరలించారు అనంతరం మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపారు. మృతి చెందిన ఎస్ఐ గంగాధర సత్యనారాయణమూర్తికి భార్య విజయలక్ష్మి, నాలుగేళ్ల కుమారుడు చంద్ర, 15 నెలల కూతురు హిమాన్స్ ఉన్నారు. గ్రామస్తులు బంధువులు పెద్ద ఎత్తున ఎస్ఐ అంతిమయాత్రలో పాల్గొన్నారు.

కె.గంగవరంలో ఎస్ఐ మృతదేహం వద్ద పోలీసు అధికారులు

ఎస్ఐ మూర్తి మృతికి మంత్రి సుభాష్ సంతాపం

తణుకులో ఎస్ఐ గంగాధర సత్యనారాయణ మూర్తి మృతిపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. పేద కుటుంబం నుంచి పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఎదిగిన ఎస్ఐ గంగాధర సత్య నారాయణమూర్తి అకాల మరణం బాధాకరమన్నారు.

సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరంలో మాట్లాడుతున్న గన్నవరపు శ్రీనివాస్

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని పి.గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. పి.గన్న వరంలో నియోజకవర్గ వైసిపి పార్టీ విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్త అయిన నన్ను గుర్తించి పి.గన్నవరం కో ఆర్డినేటర్ గా నియమించిన మాజీ సీఎం వైఎస్.జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ 8 నెలల పాలనలో విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేని దుస్థితి నెలకొం దన్నారు. జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ నెల ఐదు న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఫీజు ఫోరు దీక్ష చేయనున్నారని ఈ దీక్షని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరావు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, యన్నాబత్తుల ఆనంద్, సాధనాల రమేష్, అడ్డగళ్ల వెంకట సాయిరాం, రాజులపాలెం సర్పంచ్ కొంబత్తుల ఏసుబాబు, దొమ్మేటి శివరాం, మెల్లం ప్రసాద్, పేరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు మామిడికుదురు ఎస్‌సి సామాజిక భవనంలో శనివారం మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన మండల స్థాయి సమావేశం జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ఫీజు పోరును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కటకంశెట్టి ఆదిత్య, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, అప్పనపల్లి సర్పంచ్ గేడ్డం మంగాలక్ష్మి, పాశర్లపూడి మాజీ సర్పంచ్ మొల్లేటి త్రిమూర్తులు, తోరం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్ ఆధునికరణ పనుల డి పి ఆర్ పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

వాకింగ్ ట్రాక్ ఆధునికీకరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పోలమ్మచెరువు వాకింగ్ ట్రాక్ ఆధునీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆదేశించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పోలమ్మ చెరువు ప్రాంతాన్ని ఒఎన్‌జిసి సంస్థ (సిఎస్ఆర్)నిధులతో సుమారు రూ.కోటి వ్యయంతో ఆధునికీకరించే ప్రాంతాన్ని శనివారం ఒఎన్‌జిసి అధికారులతో కలిసి ఎంఎల్ఎ సుబ్బరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం తో పాటు పరిసర ప్రాంతాన్ని సుందరీకరించే పనులను త్వరితగతన ప్రారంభించి, పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, టిడిపి నాయకులు చెల్లి అశోక్, పిల్లి నాగరాజు, తాడి నరసింహారావు, ఒఎన్‌జిసి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.3.08 లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి దేవస్థానమునకు శనివారం వివిధ విభాగాల ద్వారా రూ.3,08,503 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.93,017 ఆదాయం సమకూరిందన్నారు. 4,800 మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 2,700 మంది అన్న ప్రసాదం స్వీకరించారు అన్నారు

కార్టూ'నిజం'



అంకెల గారడీతో పచ్చి అబద్దాలు

ఘనంగా పఠాన్ ఇబ్రహీం ఖాన్ జయంతి

ప్రజాశక్తి - అమలాపురం

నంది నాటకోత్సవ అవార్డు గ్రహీత, అభ్యుదయ కళానికేతన్ వ్యవస్థాపకులు పఠాన్ ఇబ్రహీం ఖాన్ 71వ జయంతి పట్టణంలో గడియార స్తంభం సెంటర్ వద్ద శనివారం ఆయన కుమారులు పఠాన్ లతీఫ్ ఖాన్, పఠాన్ సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులు, కళాకారులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గడియార స్తంభం సెంటర్లో సుమారు 30 మంది పేదలకు దుస్తులు, బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కల్వకులను తాతాజీ, ఏడిద శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ముషిణి రామకృష్ణారావు ఒంటెద్దు బాబి, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, కడలి సత్యనారాయణ, కాశిన ఫణీంద్ర, నేదునూరి ప్రశాంత్, గణేష్, కరీం బాబా, బాబ్జి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు నిత్యావసర వస్తువుల అందజేత

కొత్తపేట డిఎస్‌పిగా మురళీమోహన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట డిఎస్‌పిగా సుంకర మురళీమోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. కొత్తపేట సబ్‌డివిజన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ డిఎస్‌పిగా పని చేసిన గోవిందరావు విశాఖ పట్నం బదిలీపై వెళ్లారు. డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన మురళీమోహన్ 1999- 2005 సమయంలో కొత్తపేట ఎస్ఐగా పనిచేశారు.

మురళీమోహన్

డిఎస్‌పిని కలిసిన టిడిపి నాయకులు

కొత్తపేట డిఎస్‌పిగా సుంకర మురళీమోహన్ బాధ్యతలు స్వీకరించడంతో కొత్తపేట టిడిపి నాయకులు ధర్నాల రామకష్ణ బండారు వీరబాబు గుబ్బల మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

భీమేశ్వరుని కల్యాణోత్సవాలకు రాట ముహూర్తం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామలో ఈ నెల 8 నుంచి 14 వరకు భీమేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు శనివారం రాట ముహూర్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని, దేవస్థాన అర్చకులు, వేద పండితులు, అభిషేక పురోహితులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ సహాయ కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 14 వరకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సావాలుకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యాత్రికులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకోవాలన్నారు.

రాట ముహూర్తం చేస్తున్న సహాయ కమిషనర్,ఆలయ అధికారులు

నేరాలు ఘోరాలు

వివరాలు వెల్లడిస్తున్న సిఐ జి.శ్రీనివాస్

ఆత్మహత్య కాదు.. హత్యే..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఇటీవల మూలపేట గ్రామానికి చెందిన రాసిపల్లి బాల ఆత్మహత్య చేసుకోలేదని, ఉరి వేసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గింజాల బాల, రాసిపల్లి ప్రసాద్ 9 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే ప్రసాద్ వ్యసనాలకు బానిసై ఆర్థిక ఇబ్బందులకు గురికావడంతో భార్య బాలను కువైట్ పంపించారు. ఈ సమయంలో ప్రసాద్ మరో మహిళతో అక్రమ సంబంధం ఏర్పరచుకున్నాడు. కువైట్ నుంచి భార్య బాల రావడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే భార్య మెడకు భర్త చున్నీతో లాగి దిండితో గట్టిగా నొక్కడంతో ప్రాణాలు కోల్పోయింది. దీన్ని ఆత్మహత్యగా చిత్రీకరించి మృతదేహాన్ని పూడ్చి పెట్టడంతో బాల తల్లి గింజల లక్ష్మి ఫిర్యాదుతో అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పూడ్చి పెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టంకి పంపించగా హత్య చేసినట్లు నిర్ధారైనట్లు తెలిపారు మూడు బృందాలుగా పోలీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో నిందుతుడు ప్రసాద్ మూలపేట విఆర్ఒ వద్ద లొంగిపోవడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని మాధవపట్నం దేవాలయంలో ఒక వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున మాధవ పట్నం బస్టాండ్ దగ్గర ఉన్న దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోని శివలింగం ఎదుట రేకుల షెడ్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడు తెలుపు రంగు పంచెతో ఉరి పోసుకోగా అతని మోకాళ్ళు నేలను తాకి ఉండటంతో అతని మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు తెలియాల్సివుంది.

పోయిన నగదు వ్యాపారికి అప్పగింత

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట మెయిన్ రోడ్‌లో ఉన్న బబ్లీ వస్త్రాల దుకాణంలో శనివారం మధ్యాహ్నం రూ.8 లక్షలు చోరీ జరిగిందని దుకాణం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్థానిక ఎస్ఐ రఘునాథరావు తెలిపిన ప్రకారం...శనివారం మధ్యాహ్నం 1-20 నిమిషాలు ప్రాంతంలో కాకినాడ 3వ ఎపిఎస్‌పి బెటాలియన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ తోట సూరిబాబు బట్టలు కొనుగోలు చేసుకున్నారు. ఈ సమయం లోనే షాప్ యజమాని రూ.8 లక్షల నగదు ఉన్న కవర్‌ను వినియోగదారునికి ఇచ్చేశారు. సిఐ శ్రీనివాస్ ఆ బ్యాగ్ తీసుకువెళ్లిన తోట సూరిబాబుగా గుర్తించి, అతనికి సమాచారం అందించారు. తోట సూరిబాబు తన వద్ద ఉన్న రూ.8 లక్షల నగదుతో ఉన్న బ్యాగ్ ను గుర్తించి, వెంటనే జగ్గంపేట పోలీసులకు అప్పగించారు. ఆ నగదును సిఐ, ఎస్ఐలు షాప్ యజమానికి కౌన్సిలింగ్ ఇచ్చి నగదును అప్పగించారు. దీంతో పోయిందనుకున్న నగదు గంట వ్యవధిలో తిరిగి యజమానికి చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ప్రమాదవశాత్తు మత్స్యకారుని మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మృతి చెందిన సంఘటన ఉప్పాడలో చోటుచేసుకుంది. శనివారం స్థానికులు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం..ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న సూరాడ పేటకు చెందిన సూరాడ అప్పారావు(19) శుక్రవారం సముద్రంపై వేటకు వెళ్లి వల ఇసిరే సందర్భంలో వల తాడు కాళ్లకు తగులుకోవడంతో సముద్రంలో పడి గల్లంతయ్యాడు. తోటి మత్స్యకారులు గాలింప చర్యలు చేపట్టడంతో వలకు మృతదేహం దొరికినట్లు తెలిపారు. మత్స్యకార యువకుడు మృతి చెందడంతో సూరాడపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

నల్ల బెల్లం పౌడర్ స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 2 టన్నుల నల్ల బెల్లం పౌడర్‌ను, 20 లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. కె.గోపాలపురం గ్రామంలో నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడులకు సంబంధించి ఇద్దరుపై కేసులు నమోదు చేసి శనివారం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు చిట్టిబాబు, ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం గొల్లప్రోలు ఎస్‌సి పేటకు చెందిన బర్రె శ్రీను (40) మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతని భార్య మేరి అతనిని మందలించింది. అతని వద్ద ఉన్న రూ.100 నగదును ఆమె తీసుకుని నీటి కోసం వెళ్లింది. ఇంతలోనే అతను ఇంటిలోకి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో వెంటనే అతని కుటుంబ సభ్యులు పిఠాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి నాగరాజు భార్య మేరీ మద్యానికి బానిసై ఆరోగ్యం పాడవుతుందని భర్తను అని అతను వద్ద ఉన్న 100 రూ తీసుకుని కొళాయి నీరు పట్టడానికి వెళ్ళింది వెంటనే శ్రీను ఇంటి వద్ద తలుపులు వేసుకుని లోపల ఉరి వేసుకున్నాడు వెంటనే భార్య కుటుంబ సభ్యులు పిఠాపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్ కి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఆశ..నిరాశ...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లో జిల్లాకు పూర్తిగా మొండి చేయి తప్పలేదు. కేంద్రంలోని బిజెపీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం తొలిసారి విడుదల చేసిన ఈ బడ్జెట్‌పై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడను కెమికల్ హబ్‌గా ప్రకటిస్తారని జిల్లా వాసులు ఆశించారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గింపునకు ఎటువంటి చర్యలు లేవు. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, సాంస్కృతిక రాజధానిగా పిలువబడుతున్న రాజమహేంద్రవరం పుష్కరాలకు సమయాత్తమవుతున్న ఈ తరుణంలో తాజా బడ్జెట్ పూర్తిగా నిరాశ పరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో పించన్ల పంపిణీ, వంట గ్యాస్ మినహా మరే ఇతర పథకాలు అమలుకు నోచుకోలేదు. తాజాగా కేంద్ర బడ్జెట్‌లోనూ రాష్ట్ర అవసరాలకు చోటు దక్కకపోవటం కూటమి నేతల అసమర్థత తేటతెల్లమవుతోంది. కీలకమైన రైల్వే ప్రాజెక్టులలోనూ పురోగతి కరువైంది. పోలవరం ప్రాజెక్టుకు కేటాయింపులపైనా తాత్సార్యం తప్పలేదు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోవటానికి గత వైసిపి పాలకులే అంటూ విమర్శలు గుప్పిస్తున్న కూటమి నేతలు రాష్ట్ర విభజన హామీల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటంలో ఘోరంగా విఫలమయ్యారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఎంఎల్‌సి ఎన్నికలకు రంగం సిద్ధం

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఉభయ గోదావరి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాలకు తెరపడింది. సోమవారం నుంచి అభ్యర్థుల నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. స్క్రూటినీ అనంతరం తుది ప్రక్రియ పూర్తి చేసిన ఈ నెల 27వ తేదీన పోలింగ్ ప్రక్రియ జరగనుంది. ఈ మేరకు అధికార యంత్రాంగమూ పూర్తిగా సంసిద్ధమవుతోంది. పోలింగ్ కోసం జిల్లా వ్యాప్తంగా బ్యాలెట్ బాక్సులను భద్రపరిచారు. రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి, పిడిఎఫ్ మధ్యనే పోటీ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటీవల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే పిడిఎఫ్ అభ్యర్థి విజయ దుంధుభి మోగించిన విషయం విధితమే. తాజాగా పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా దిట్ల వీర రాఘవులును ప్రకటించింది. గడిచిన 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమంలో వీర రాఘవులు కీలకంగా పని చేశారు. కూటమి తరుపు నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో నిలవనున్నారు. చైతన్యవంతులైన పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో వేచిచూడాల్సి ఉంది.

విద్యార్థుల్లో పరీక్షల ఫియర్

విద్యార్థులలో పరీక్షల ఫియర్ మొదలైంది. మార్చిలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించింది. ఈ నెల 5 నుంచి ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. 10వ తరగతి విద్యార్థులకు

ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఈ ఏడాది ఉపాధ్యాయుల కొరత వేధించింది. 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో గత రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడింది. ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

భూముల ధరలకు రెక్కలు

కూటమి ప్రభుత్వం జిల్లా ప్రజలపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం మోపింది. భూముల ధరలు పెంపునకు మొదలైన ప్రక్రియ గత వారంతో పూర్తియింది. తాజా పెంపు వారాంతం నుంచి అమల్లోకి వచ్చింది. గత ప్రభుత్వ విధానాల ఫలితంగా రియల్ ఎస్టేట్, భవన నిర్మాణం, అనుబంధ రంగాలూ పూర్తిగా కుదేలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఆశించిన ఈ రంగాలకు నిరాశే మిగిలింది. ఇసుక విధానం ఇప్పటికీ అస్తవ్యస్తంగా మారి భవన నిర్మాణ రంగం ఒడిదుడుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. తాజాగా భూముల ధరలు పెంపు రియల్ రంగంపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఫీజు పోరు పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, నాయకులు

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎన్నికల్లో అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ధ్వజమెత్తారు. పట్టణంలోని గాంధీపేటలో గల పార్టీ కార్యాయలంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను వెంటనే విడుదల చేయకపోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు ఈనెల 5న ఫీజు పోరులో భాగంగా ఫీజు పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, కౌన్సిలర్‌లు పెట్టా శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఉపాధ్యాయుని తప్పించే యత్నం

ప్రజాశక్తి - అమలాపురం

కరప మండలం వాకాడ మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హెచ్ఎం వి.ఎస్.రామారావుకు స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం సహేతుకం కాదని, పోక్సో యాక్ట్‌లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడం వల్ల దర్యాప్తునకు ఆటంకమేనని మానవ హక్కుల వేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ సంఘటనకి సంబంధించిన నిజనిర్ధారణ కోసం శనివారం వాకాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్థులను, పోలీసులను కలిసి వాస్తవాలను సేకరించారు. నిందితుడు వి.ఎస్.రామారావు జన విజ్ఞాన వేదిక నాయకుడు కావడం వల్ల ఉపాధ్యాయ సంఘాలను, రాజకీయ నాయకులను ప్రభావితం చేస్తున్నాడని వారు విమర్శించారు. నిందితుడి అకృత్యాలను బాధితులు, వారి తల్లిదండ్రులు నోరు తెరిచి చెప్పుకోలేని విధంగా కట్టడి చేయడం అణచివేత చర్యేనని అన్నారు. ఈ వైఖరి వల్ల ఇటువంటి సంఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పేదల పిల్లలు చదువుకునే పాఠశాలలోనే ఇటువంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, నిందితులు చట్టం నుంచి తరచుగా తప్పించుకుంటున్నారని వారు తెలిపారు. గ్రామ పెద్దల సమక్షంలో రాజీ చేసుకోవడం, ఉపాధ్యాయుడు వి.ఎస్.రామారావు బదిలీపై మరో పాఠశాలకి వెళకలడం సమస్యకు సరైన పరిష్కారం కాదని వారు చెప్పారు. ఈ కేసు విచారణ సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నిజనిర్ధారణ బందంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేష్, ఉపాధ్యక్షుడు ఎ.రవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి నామాడి శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా బల్లల పండుగ

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక పంచాయతీ సమీపంలో గల రజకుల పేట శ్రీ భక్తాంజనేయ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం రజకుల బల్లల పండుగ ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడు,ఈశ్వరుడు విగ్రహాలను హంస వాహనంపై మేళ తాళాలు, బాజా భజంత్రీలు, తీన్మార్ డబ్బులు, శక్తివేషాలతో గ్రామోత్సవం నిర్వహించి కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, యువకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరానికి నిధుల కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్ట్ రూ.12 వేల కోట్లునిధులు కేటాయించడంపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా ఉందని అన్నారు. అభివృద్ధి ఫలాలు దేశప్రజలందరకీ అందాలన్నదే లక్ష్యంగా భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా మార్చే దిశగా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు.

బడ్జెట్లో విద్యకు అధికశాతం నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని ఎపిటిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణం లోని డిఇఒ కార్యాలయం వద్ద శనివారం ఎపిటిఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలు ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించి డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్.మునేశ్వరరావు, యువి. వెంకట్రావు, బత్తిన ఆజాద్, పినిపే కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బస్సు నుంచి జారిపడి వికలాంగురాలు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర లో శనివారం ఉదయం ఆర్‌టిసి బస్సు నుంచి జారిపడి వికలాంగురాలైన నడవపల్లి భద్రం(54) మృతి చెందింది. మండపేట రూరల్ ఎస్ఐ బుచ్చిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఎండగండి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ అయిన నడవపల్లి భద్రం కపిలేశ్వరపురం మండలం అంగరలో ఉంటున్న తన అక్క పావులూరి వీర వేణి ఇంటి వద్ద ఉంటోంది. శనివారం ఉదయం అంగర నుంచి ఎండగండిలో పించను తీసుకునేందుకై అంగర గాంధీ సెంటర్‌లో ఆర్‌టిసి బస్సు ఎక్కుతుండగా జారి పడి బస్సు వెనక చక్రంలో పడి మృతి చెందిదింది. వికలాంగురాలైన ఆమెకు ఒక కుమారుడు ఉండగా అతడు కాజులూరులో ఉంటున్నాడు. అంగర గ్రామంలో అక్కవద్ద ఉంటూ పించను తోనే ఆమె జీవనం కొనసాగిస్తుంది. దీనిపై మండపేట రూరల్ ఎస్ఐ బుచ్చి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు. ఆర్‌టిసి రామచం ద్రపురం డిపో అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

సిఎం హామీలను త్వరితగతిన అమలు చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో గత ఏడాది ఆగస్టు 23న సిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలుచేయాలని జెసి టి.నిషాంతి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో జెసి అధ్యక్షతన సిఎం హామీల పరిష్కార సరళి పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో డిఆర్ఒ బిఎల్ఎన్.రాజ కుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గజమాల యాత్ర ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాల యం నందు అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలకు సంబంధించిన నిర్వహించే గజమాల యాత్ర ఏర్పాట్లపై పోలీసు అధికారులతో కమిటీ సభ్యులతో శనివారం ఆర్‌డిఒ మాధవి సమీక్షించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ గజమాల యాత్ర యానాం నుంచి అంతర్వేది వరకు నిర్వహిస్తారని అన్నారు. గజమాల యాత్ర ప్రశాంతంగా నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S. 52/2022

Between:
K.V.N.Kumari ...**Plaintiff**
AND
K.S.R.Chandra Murthy ...**Defendant**

Defendant:
కారంచెట్టి శ్రీరామచంద్రమూర్తి, S/o. అరక చైనులు, బిజినెస్, డో.నెం. డో.నెం. 9-541, మురళీధర నగర్, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు దావా వాది దావా పరిహారం కోరుతూ దాఖలు చేయగా, మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను మీరు అందుకొనకపోవుట వలన ఇందు మూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు దావా **దివి. 13-02-2025వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై తేదీనాడు ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు ఉన్న తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున నిర్ణయించబడునని గ్రహించగలరు.

//By Court Order//
K.V.V.CHALAPATHI
కాకినాడ Advocate, Kakinada
30-1-2025 Cell: 98482 60426

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 817/2023, O.S. 52/2022

Between:
K.V.N.Kumari ...**Petitioner/Plaintiff**
AND
K.S.R.Chandra Murthy & Others ...**Respondents/ Defendants**

Proposed Party:
కారంచెట్టి విశ్వార్క చైనులు, S/o. కె.ఎస్.ఆర్.సి.మూర్తి, డో.నెం. డో.నెం. 9-541, మురళీధర నగర్, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు పిటీషను మిమ్ములను దావాలో పార్టీగా చేర్చమని కోరుచూ పిటీషను దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను మీరు అందుకొనకపోవుట వలన ఇందు మూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు పిటీషను మీ హాజరునకై **దివి. 13-02-2025వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై తేదీనాడు ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు ఉన్న తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమున నిర్ణయించబడునని గ్రహించగలరు.

//By Court Order//
K.V.V.CHALAPATHI
కాకినాడ Advocate, Kakinada
30-1-2025 Cell: 98482 60426

<u>నోటీసు</u>

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ. 474/2022, ఓ.యస్. 95/2013

Between:
1. శ్రీ యాళ్ళ వెంకట రామమోహనరావు & వగైరా -**పిటీషనర్లు / వాదులు**

మరియు

1. శ్రీ విజ్జు రవికుమార్ & వగైరా -**రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

టు:
8వ రెస్పాండెంటు: శ్రీమతి కాసుకుర్తి గీతాదేవి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, నివాసం: రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 8వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండగా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 07-02-2025వ తేదీ ఉదయం 10.00లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 07-02-2025

శ్రీ నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:30-01-2025 సెల్: 9440380773

మహారాజశ్రీ 2వ అదనపు డిస్ట్రిక్ట్ కోర్టు, అమలాపురం

I.A. 468/20 in **O.S. 23/19**

Between:
గ్రంధి వీర వెంకట సత్యన్నారాయణ గుప్త -వాది
AND
సానా మంగాయమ్మ మరియు వగైరాలు -ప్రతివాదులు

10వ ప్రతివాది: చిక్కాల సత్యవతి, W/o. రామకృష్ణ, పెదమల్లు వారి వీధి, జగన్నాధపురం, కాకినాడ.

11వ ప్రతివాది: శ్రీపురి వరలక్ష్మి, W/o. సత్యన్నారాయణ డో.నెం. 7-30, రవీంద్రనగర్, తూరంగి, కాకినాడ.

12వ ప్రతివాది: సానా వీర వెంకట అప్పారావు నాయుడు, S/o. రామకృష్ణారావు, డో.నెం. 7-30, రవీంద్రనగర్, తూరంగి, కాకినాడ.

13వ ప్రతివాది: సానా సూర్యనారాయణ నాయుడు, S/o. రామకృష్ణారావు, డో.నెం. 7-30, రవీంద్రనగర్, తూరంగి, కాకినాడ.

ఈ దావాలో 2వ ప్రతివాది అయిన సానా రామకృష్ణారావు గారికి మీరు వారసులుగా మీకు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఉండటం వలన శ్రీ కోర్టు వారు 10, 11, 12, 13వ ప్రతివాదులుగా మీకు నోటీసు ఆర్డరు వేసినారు. మీరు **ది. 07-02-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు** మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున కేసు కొట్టివేయుదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
T.S.S.KAMALA, Advocate
అమలాపురం Amalapuram
ది.01-2-2025 Cell: 7013665313

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 479/2022, O.S. 52/2022

Between:
K.V.N.Kumari ...**Petitioner/ Plaintiff**
AND
K.S.R.Chandra Murthy ...**Respondent/ Defendant**

Respondent:
కారంచెట్టి శ్రీరామచంద్రమూర్తి, S/o. అరక చైనులు, బిజినెస్, డో.నెం. 9-541, మురళీధర నగర్, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం.

పై నెంబరు పిటీషనును పిటీషనరు దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను మీరు అందుకొనకపోవుట వలన ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నెంబరు పిటీషను మీ హాజరునకై **దివి. 13-02-2025వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై తేదీనాడు ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి అభ్యంతరములు ఉన్న తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమున నిర్ణయించబడునని గ్రహించగలరు.

//By Court Order//
K.V.V.CHALAPATHI
కాకినాడ Advocate, Kakinada
30-1-2025 Cell: 98482 60426

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

O.S. 237/2010

Between:
వాది: శ్రీ అంగర వెంకన్నబాబు, S/o. సూర్యారావు, హిందూ, పురుషుడు, వయస్సు 40 సం॥లు, వ్యవసాయం, మాచవరం, రాయవరం మండలం, E.G.Dt., RJCJC.
AND

ప్రతివాద్లు:
1) శ్రీమతి పాతూరి వీరమ్మ (died)
2) శ్రీమతి ఆంధ్రు మాధవి కృష్ణవేణి, W/o. లేటు వీర్రాజు, హిందూ, స్త్రీ, వయస్సు 65 సం॥లు, గోరేపట్నం, దేవరపల్లి మండలం, KJCJC.

8వ ప్రతివాది: శ్రీ సింహాద్రి ప్రసాద చౌదరి, S/o. not known, వయస్సు 50 సం॥లు, పురుషుడు, హిందూ, వ్యవసాయం, రఘుదేవపురం, సీతానగరం మండలం, E.G.Dt.,

పై నెంబరులో 8వ ప్రతివాది దావా సమను కోర్టు ద్వారాను, మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పంపించినను అమలు జరుగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది. పై నెంబరులో 8వ ప్రతివాది అయిన మీరు **ది. 10-2-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు ఉన్న ఎడల తెలియపరచు కొనవలెను. లేనియెడల Expartee చేసి పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా: 10-2-2025

CH.NAGA KUMAR
Advocate, Kovvur

In the Court of the 7th Addl. Junior Civil Judge, Rajahmundry

O.S. No. 1226 of 2022

Between:
Bank of Baroda, Hukumpeta Branch, Rajahmundry, Rep. by Chief Manager ...**Plaintiff**
AND
M/s. Devi Enterprises, Rep. by its Proprietor, Kurella Bala Tripura Sundari Devi ...**Defendants**

1. M/s. Devi Enterprises, Rep. by its Proprietor / Kurella Bala Tripura Sundari Devi, D.No. 81-51-03/1, Venkateswara Nagar, Near ONGC Base Complex, Rajahmundry.
2. Kurella Bala Tripura Sundari Devi, D.No. 82-19-15/3, AVA Road, Rajahmundry.

పైన ఇవ్వబడిన దావా గ్రంధంలో శ్రీ కోర్టు వారు పై ప్రతివాదులకు ఎన్నిమార్లు నోటీసులు పంపినా సదరు నోటీసులు తీసికొనక ఎగవేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా సదరు ఈ నోటీసు జారీ చేయుమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఇందుమూలముగా పైన తెలియజేసిన ప్రతివాది సదరు పై కోర్టు వారి ఎదుట **ది. 24-02-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, వారి వకీలు గారి ద్వారా గాని సదరు కోర్టు వారి ఎదుట హాజరు అయి తమ ఆక్షేపణలు లిఖితపూర్వకముగా శ్రీ కోర్టు వారికి తెలియజేసుకోవలెను. అందుకు తప్పినచో సదరు ప్రతివాది పరోక్షములో ఈ పై వ్యాజ్యం/ దరఖాస్తు శ్రీ కోర్టు వారు పరిష్కరించెదరని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

N.B.SUBRAHMANYAM
Station: Rajahmundry Advocate
Dt:28-1-2025 Rajahmundry

In the Court of the Ist Additional Junior Civil Judge at Kakinada

O.S. No. 735/2020

Between:
Canara Bank (Erstwhile Syndicate Bank), Rep. by its Senior Branch Manager, Dairy Farm Centre Branch, Kakinada. ...**Plaintiff**
AND
Vasamsetti Veera Kumari and another ...**Defendants**

To:
D-1: Vasamsetti Veera Kumari, W/o. Srinivasa Kumar, Business, D.No. 5-9/1, Srinivasa Nagar, Vakalapudi, Kakinada Rural Mandal.

D-2: Vasamsetti Srinivasa Kumar, S/o. Veerraghavulu, Business, D.No. 5-9/1, Srinivasa Nagar, Vakalapudi, Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-2-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
V.VENKATA RAMANA MURTHY
Advocate, Kakinada
Cell: 98660 33899

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. No. 6/2017

Between:
పోలినాటి నాగూరమ్మ -వాది
AND
పాత్రుల చిరంజీవి (డైడ్) వగైరా -ప్రతివాదులు

ప్రతివాదులు 4, 5:
4వ ప్రతివాది: పాత్రుల గాంధీ, తండ్రి: పాత్రుల రాజు, రాజీవ్ గృహకల్ప, డైరీ ఫారమ్ సెంటర్, కాకినాడ.

5వ ప్రతివాది: పాత్రుల చిన్నబ్బాయి, తండ్రి: పాత్రుల రాజు, రాజీవ్ గృహకల్ప, డైరీ ఫారమ్ సెంటర్, కాకినాడ.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక Evade చేసినందున నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఇమ్మని శ్రీ కోర్టు వారు ఆర్డరు చేసియున్నారు. వాయిదా **ది. 11-02-2025వ సంవత్సరంకు వాయిదా ఉన్నది. మీరు వాయిదా రోజు అనగా 11-02-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానింపబడునని మీకు తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)
ఉప్పులూరి రామారావు, అడ్వకేట్
63-3-4, ఉప్పులూరి వారి వీధి
కాకినాడ కాకినాడ-533003
ది.25-01-25 సెల్:9949045514

In the Court of the III Additional Junior Civil Judge at Kakinada

I.A. No. 566/2023
I.A. No. 567/2023
I.A. No. 568/2023 in
I.A. No. 166/2022
O.S. No. 1067/2019

Between:
Vemulapudi Venkata Lakshmi ...**Petitioner/ Plaintiff**
AND
Koppisetti Veerraju and others ...**Respondents/ Defendants**

To:
Respondent/ Proposed Partie:
R-8: Pampana Veera Veni, D/o. Koppisetti Veerraju, W/o. Srinu, D.No. 3-218, Near Vinayaka Temple, Kothapeta, Kovvuru Village, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు పిటీషన్స్‌లో కొప్పిశెట్టి వీర్రాజు గారు చనిపోయినందున వారి వారసులూ అయిన మిమ్ములను 8వ రెస్పాండెంట్ పార్టీగా చేర్చుటకుగాను మరియు I.A. 566/2023, I.A. 567/2023, I.A. 568/2023 లలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 07-2-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని,మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా, అడ్వకేట్స్,
కాకినాడసెల్. 94403 23951

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 46/2024

Between:
Tanniru Lakshmana Rao ...**Petitioner**
AND

1. Nakka Devi Vara Prasad, S/o. Chittibabu, Hindu, aged 39 years, R/o. D.No. 53-5-16, Rajendra Nagar, Rajamahendravaram.

2. Kuragayala Veera Venkata Subrahmanyeswara Appa Rao, S/o. K.Appala Raju, Hindu, aged 40 years, D.No. 7-2-70/1, Vulli Thota Vari Street, Rajamahendravaram.

3. Achanta Anil Kumar, S/o. late Adinarayana, Hindu, aged 63 years, D.No. 35-5-2, Kaspa Street, Karabommala Gudi, Mangalavarapu peta, Rajamahendravaram.

4. Betha Ramakrishna, S/o. late Chandra Rao, Hindu, aged 55 years, R/o. D.No. 73-17-2/2, Near White House, Jagan Ortho care, Srinivasa Nagar, New Savera Bar, Rajamahendravaram.

5. Gorrela Srinivasa Kumar, S/o. late Surya Rao, Hindu, aged 55 years, D.No. 28-12-2/1, Innispeta, VT College Road, Rajamahendravaram.

6. The Official Receiver, E.G.Dt., District Court Complex, Rajamahendravaram. ...**Respondents**

పై గ్రంధములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాలాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికినా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 20-2-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకొనవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

రాజమండ్రి **కె.వి.ఎస్.సూర్యనారాయణ**
01-2-25 అడ్వకేట్, రాజమండ్రి

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 1/2024, O.S. 480/2017

Between:
చుక్కా ముత్యాలమ్మ W/o. పాండురంగ, హిందూ,వయసు.50, R/o. డో.నెం. 12-12-3గొర్రెలవారి వీధి, ఆర్యాపురం, రాజమండ్రి ...**DHr**
AND

1. పాట్నాల పోతురాజు, S/o, late రామయ్య, హిందువు, వయస్సు 55, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

2. పాట్నాల సత్య శ్రీనివాసు, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 35, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

3. పాట్నాల రాజేష్, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

4. గొర్రెల లక్ష్మి,W/o. గణేష్, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

5. పాట్నాల దుర్గ, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 25, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

...**JDrs**

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా సిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 21-2-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

E.G.District, Rajahmundry Sub-registry, Rajamahendravaram Mandal, Rajamahendravaram Municipality, Ward No. 9 Door No. 17-18-5/1,T.S.No; 122Pold D.No;9/250. Mangalore led house and vacant site in three items they are within the following boundaries:

Item No:I.
EAST: Patnala Apparao Joint wall in between of this property between 14 feet. **SOUTH:** 3rd Item property 9-10 feet. **WEST:** Pilli Suryakantham and others property 4 feet. **NORTH:** Patnal Venkataramana's Joint wall. 9-4 feet.
In-between the following boundaries and extent of 15 Sq Yards with all easement rights.

Item No:II.
EAST: MUMMIDI PADDA RAJU'S COUMPOUND WALL 37.6 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 2 feet. **WEST:** Some extent of PATNAL APPARAO'S PROPERTY and Item No;III. 37.6 feet. **NORTH:** MAIN ROAD. 3 feet.
In-between the following boundaries and extent of 10.4/9 Sq Yards with all easement rights.

Item No;III.
EAST: ITEM NO II 3-0 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 19-8 feet. **WEST:** PILLI SURYAKANTHAM AND OTHERS-5.0 feet. **NORTH:** Some extent of Ist Item and Patnala Apparao's property. 19-8 feet.
In-between the following boundaries and extent of 6-2/3, Sq Yards with all easement rights.
The property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

DHr విలువ : రూ. 4,00,000-00
అమీనా విలువ: రూ. 6,40,000-00
మార్కెట్ విలువ: రూ. 6,40,000-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కె.ఎల్.ఆర్.ప్రకాష్, అడ్వకేట్
డో.నెం. 17-15-8/4, కృష్ణ నగర్
రాజమండ్రి సీతంపేట, రాజమండ్రి
01-02-25 సెల్: 9849474406